BHARATH SAMACHAR DIGITAL

6, నవంబర్ 2026, శుక్రవారం భారత్ సమాచార్

ఉపాధి కూలీలకు మజ్జిగ పాకెట్ల వితరణ



భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా: ఎండలో కష్టపడి పనిచేస్తున్న ఉపాధి కూలీల దాహం తీర్చి మానవత్వం చాటుకున్నారు లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు చిరగోని కిరణ్ గౌడ్. ఇనుగుర్తి మండలం లక్ష్మీపురం గ్రామ శివారులో విబీజీ రాంజీ పథకం కింద పనులు నిర్వహిస్తున్న కూలీలకు శుక్రవారం మజ్జిగ పాకెట్లను పంపిణీ చేశారు.

పంచాయతీ కార్యదర్శి పి.మణిదీప్‌తో కలిసి పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించిన కిరణ్ గౌడ్.. అక్కడ పనిచేస్తున్న కూలీలకు మజ్జిగ అందజేశారు. ఎండలో గంటల తరబడి శ్రమిస్తున్న కూలీలకు దాహం తీర్చడంతో పాటు కొంత ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. పని ప్రదేశంలో కూలీల పరిస్థితిని గుర్తించి మజ్జిగ పంపిణీ చేసినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో విబీజీ రాంజీ మేట్లు వీరన్న, ప్రశాంత్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar